క్లుప్తంగా

మేడే కరపత్రాల ఆవిష్కరణ

తిరుమలగిరి : కార్మికులందరూ కలిసి మేడే వేడుకలను విజయవంతం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. సోమవారం రాత్రి తిరుమలగిరి మున్సిపాలిటీ కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నీర్మాల ఎల్లమ్మ, యాదమ్మ, శోభ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కళాశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉన్నత ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాల్తు సైదారావు, డైరెక్టర్‌లు వేణుగోపాల్‌రావు, అచ్యుతరామశర్మ, నాగిరెడ్డి, వాసుదేవరావు, శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు ధనుంజయచారి, అశోక్, సైదిరెడ్డి, మల్లేష్, సాయి పాల్గొన్నారు.

ఆదిశంకరాచార్య జయంతి



ఆదిశంకరాచార్యులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : పట్టణంలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శంకరాచార్యుల చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి పూలమాల వేసి మాట్లాడారు. సనాతన హిందూ ధర్మానికి తిరుగులేని పునాదులు వేసిన మహానుభావుడు జగద్గురు ఆదిశంకరాచార్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో మారోజు ద్రోణాచారి, పర్వతం శ్రీనివాస చారి, వెంకటాచారి, సైదాచారి, సత్యనారాయణచారి, కంచర్ల శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలకు దాతల సాయం అభినందనీయం

భానుపురి : పట్టణంలోని కోర్టు చౌరస్తాలో సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రానికి దాతల సహకారం అభినందనీయమని సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న తెలిపా రు. కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద కర్నాటి లక్ష్మయ్య సావిత్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కర్నాటి నరసింహారావు సహకారంతో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుమన్ యువసేన చలి వేంద్ర నిర్వాహకులు గోపారపు రాజు, కర్నాటి రంగయ్య, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, కర్నాటి నాగేశ్వరరావు, మొరిశెట్టి నాగరాజు, గొర్ల రాజయ్య, మొరిశెట్టి రవి, కందిబండ రామ్మోహన్, సోమ వెంకట నరసయ్య, కర్నాటి కృష్ణవేణి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును సాధించుకోవాలి

తిరుమలగిరి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు పార్లమెంటు ద్వారా చట్టబద్దత సాధించుకోవడానికి క్షేత్ర స్థాయిలో బలోపేతం కావాలని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జ్ కందుకూరి సోమయ్య కోరారు. మంగళవారం మామిడాల గ్రామంలో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా దంతాలపల్లి విష్ణు, ఉపాధ్యక్షులుగా కొమ్ము సురేష్, యాకస్వామి, ప్రధాన కార్యదర్శిగా యాకస్వామి, కార్యదర్శులుగా ఎర్ర స్వామి, విష్ణు, చందు, వెంకటేష్, తరుణ్ నియమితులయ్యారు.

ధర్నా జయప్రదం చేయాలి

పెన్‌పహాడ్ : ఈ నెల 29న లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ధర్నా పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. హమాలీలందరికీ భవన నిర్మాణ కార్మికుల మాదిరిగానే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పనిగంటలు, పనిభద్రత, గుర్తింపు కార్డులు వంటి చట్టబద్ధత హక్కులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీలు జగపతి, శంకర్, ఒగ్గ శ్రీను, వెంకన్న, మంగే, హనుమంతు, లింగ, పాండు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

పెన్‌పహాడ్ : కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో లేబర్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్మికులందరూ లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, కట్ల నాగార్జున, కారింగుల వెంకన్న, నెమ్మాది నరేష్, మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా 'గులాబీ' పండుగ



సూర్యాపేట : 26వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సూర్యాపేట రూరల్ : 13వ వార్డు గాంధీనగర్‌లో..



తిరుమలగిరిలో..



సూర్యాపేట రూరల్ : సోలిపేటలో..



మద్దిరాల : గుమ్మడవెల్లిలో..



నాగారంలో..

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, నాయకులు గండూరి ప్రకాష్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఆకుల లవకుశ, శనగాని రాంబాబుగౌడ్, బైరు వెంకన్నగౌడ్, కక్కిరేణి నాగయ్య, అనంతుల దుర్గాప్రసాద్, గండూరి కృపాకర్, అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

13వ వార్డులో..

మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు గాంధీ నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవి ర్భావ వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వట్టె రేణుక, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, 13వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్‌కే. రఫీ, బీఆర్ఎస్ నాయకులు కేశవ్, జాను, కోటేష్, నాగు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను తిరుమలగిరి మున్సిపాలిటీతోపాటు వివిధ గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజనిరాజశేఖర్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, తిరుమలగిరి పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కడారి నరేష్‌యాదవ్, కుంచమర్తిలో దుబ్బాక ఎల్లంరాజు, తిమ్మాపురంలో దశరథరామారావుతోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పార్టీ జెండాలను మంగళవారం ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, మండల కోఆర్డినేటర్ పి.ఎర్రనర్సయ్య, మొరిశెట్టి ఉపేందర్, వల్లపు గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, యారాల నర్సింహారెడ్డి, గుంటకండ్ల ముకుందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను మంగళవారం నిర్వహించారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.



సూర్యాపేట : 28వ వార్డులో..



ఆత్మకూర్ (ఎస్) : ఇస్తాళపురంలో..



పెన్‌పహాడ్ : అనంతారంలో..



చివ్వెంల : పాచ్యానాయక్ తండాలో..



నూతనకల్‌లో..



సూర్యాపేట : 36వ వార్డులో..

మూడోసారి గులాబీ జెండా ఎగరాలి

తుంగతుర్తి : రాష్ట్రంలో మూడోసారి గులాబీ జెండా ఎగరేసేలా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ ప్రతినిధుల సభ(ప్లీనరీ)లో రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావులతో కలిసి పాల్గొన్నారు. శాంతికపోతాన్ని ఎరగేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. గత తొమ్మిదేళ్లుగా నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకపోతుందన్నారు. బీజేపీ నాయకుల కుట్రలను బీఆర్ఎస్ కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా విజయం సాధించి మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి కాళేశ్వరం జలాలు అందించినందుకు, తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేసినందుకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పలు పథకాలు ప్రవేశపెట్టినందుకు, నియోజకర్గంలో తాగునీరు ఇచ్చినందుకు మొత్తం 12 కృతజ్ఞత తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సభలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని ప్రవంతిసతీష్, జెడ్పీటీసీలు దావుల వీరప్రసాద్, నాయకులు తాటికొండ సీతయ్య, నల్లు రామచంద్రారెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో ప్లీనరీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

నాగారం : వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలోని సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై వైఎస్సార్ టీపీ నాయకులు మంగళవారం ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టీపీ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు దున్నపోతుల చంద్రశేఖర్ మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ విషయంలో సిట్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్తున్న షర్మిలను పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాతున్న విపక్షాల గొంతు నొక్కుతుందన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ మండల ఉపాధ్యక్షుడు జక్కుల సైదులు, నియోజకవర్గ నాయకులు చింతకంట్ల పరమేష్, రాము, వెలుగు అంజన్న, ఏపూరి యాకన్న, ఎండీ అష్రఫ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల లబ్ధి కోసమే ఆలస్యంగా కొనుగోళ్లు

దురాజ్‌పల్లి : మిల్లర్ల లబ్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ఏర్పాటు చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు అకాల వర్షాలతో నష్టపోయారని అన్నారు. మార్చి మొదటి వారం నుంచే రైతుల చేతికి ధాన్యం వచ్చిందని, కానీ ఏప్రిల్ 10 తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుచుకున్నాయన్నారు. ఇప్పటికీ కొన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాలేదని తెలిపారు. దీంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. జిల్లాలో గడిచిన రెండేళ్లుగా కొనుగోలు కేంద్రాల్లో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ధాన్యం మిల్లులకు చేరకున్నా ట్రక్‌సీట్‌లు ఇచ్చి ప్రజాధనాన్ని కాజేశారని, ఆ లోటు పూడ్చేందుకు మిల్లర్లు రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీనికి ప్రభుత్వం సహకరించి ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలను తెరిచిందని వివరించారు. అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు రూ.20వేలు, తోటలకు రూ. 50వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సలిగంటి వీరేంద్ర, మల్లెపాక సాయిబాబా,పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కని మన్మథ రెడ్డి, నాయకులు చల్లమల్ల నరసింహ, పలస మల్సూర్ గౌడ్, వల్దాసు ఉపేందర్, మీరు అక్బర్, అరూరి శివ, తోనూకునూరి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

అకాల వర్షాలకు పంటల నష్టంపై సర్వే



అడివెంలలో సర్వే చేస్తున్న వ్యవసాయ సిబ్బంది



తుంగతుర్తి : మంచతండాలో..

అర్వపల్లి : అకాల వర్షం, వడగళ్లతో ఇటీవల జాజిరెడ్డిగూడెం మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. అయితే జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాల మేరకు డీఏఓ రామారావ్‌నాయక్ జాజిరెడ్డిగూడెం మండలానికి 5 బృందాలను ఏర్పాటు చేసి మంగళవారం నుంచి గ్రామాల వారీగా సర్వే ప్రారంభించారు. తొలుత కాసర్లపహాడ్, వేల్పుచర్ల, ఉయ్యాలవాడ, కుంచమర్తి, అడివెంల గ్రామాల్లో సిబ్బంది సర్వే చేశారు. వడగళ్లు పడిన అన్ని గ్రామాల్లో సర్వే చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఆర్. శశిధర్‌రెడ్డి, ఏఈఓలు శోభారాణి, సత్యం, వివిధ మండలాల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. తుంగతుర్తి మండల పరిధిలోని మంచతండా, గుట్టకిందతండా, దుబ్బతండా, సూర్యతండా, నక్కభిక్షంతండా, బీమ్లతండా, ధరావత్‌తండా, బండరామారం తదితర గ్రామాల్లో పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి బాల కృష్ణ మాట్లాడారు. అకాల వర్షాలకు తండాలతో పాటు, బండరామారం గ్రామంలో సుమారు 400 ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. వివరాల నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు లక్ష్మీప్రసన్న, సర్పంచ్ యాకునాయక్, గడ్డం ఉప్పలయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజాన్ని నిర్మించాలి

సూర్యాపేట రూరల్ : మలేరియా రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కాసరబాద గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ ఎండీ ఫయాజ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి : మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ నాగు అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సముద్రాల సూరి, పీహెచ్ఎన్ సైదమ్మ, వైద్యసిబ్బంది గాజుల సోమయ్య, యాదగిరి, నర్సింహాచారి, భారతి, రూప, కమల, స్వాతి, రజిత, జయమ్మ, బేబి, శైలజ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మలేరియా దినోత్సవ ర్యాలీ

తిరుమలగిరి : అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ బిచ్చునాయక్ మాట్లాడారు. 2030 వరకు భారతదేశం నుంచి మలేరియాను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ వాసవి, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి పాల్గొన్నారు.

నాగారం : ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం ర్యాలీ నిర్వహించి, ప్రజలకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ ధనమ్మ, వైద్యసిబ్బంది కళమ్మ, ఎల్లమ్మ, నాగమ్మ, పార్వతి, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అర్వపల్లిలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ మాట్లాడారు. 2030 వరకు మలేరియాను పూర్తి స్థాయిలో నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎల్. చరణ్, హెల్త్ అసిస్టెంట్ కుంభం వీరయ్య, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : కాసరబాదలో మలేరియా ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



తుంగతుర్తిలో ర్యాలీ..



తిరుమలగిరిలో ర్యాలీ..



అర్వపల్లిలో..



నాగారంలో..

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని వినతి



నాగారంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

నాగారం : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లను రెగ్యులరైజ్ చేసి, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని మండలంలో పనిచేస్తున్న పలువురు జేపీఎస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేపీఎస్‌లు ఈ నెల 28 నుంచి సమ్మెకు వెళ్తుండటంతో ముందస్తు సమాచారంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు, పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు కొమ్ము అరుణ్, శోభన్, వీరేందర్, భవాని, శ్రీనివాస్, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి జేపీఎస్‌ల సమ్మె

తిరుమలగిరి : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరి పిరియడ్ 4 ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయనందుకు ఈ నెల 28 నుంచి సమ్మెకు వెళ్తున్నామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం తహసీల్దార్ రమణారెడ్డికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాజు, సురేష్, బాబులాల్, మధుకర్, కిరణ్, సరళ, సరిత పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరి పిరియడ్ 4 ఏళ్లు పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 28 నుంచి సమ్మె నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ పద్మకు జేపీఎస్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు డి.రమేష్, ఉపాధ్యక్షులు వై. దివ్యభారతి, సతీష్, సంజయ్, సోమయ్య, చంద్రశేఖర్, మునీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..



పెన్‌పహాడ్‌లో..

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



అర్వపల్లి : కొమ్మాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ సురేందర్‌రెడ్డి



అర్వపల్లి : కుంచమర్తిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతున్న జ్ఞానసుందర్

అర్వపల్లి : వడగళ్లతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. కొమ్మాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగదేరి శ్రీనివాస్, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, విజయ్‌రెడ్డి, వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, అవిలయ్య, పీఏసీఎస్ సిబ్బంది శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా అధికారులు వెంటనే కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర కల్పించాలని టీపీసీసీ సీనియర్ నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ డిమాండ్ చేశారు. మంగళవారం కుంచమర్తి, వేల్పుచెర్ల, రామన్నగూడెం, బొల్లంపల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, రైతులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

సూర్యాపేట రూరల్ : రాష్ట్రంలో బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతుందని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. అంతకు ముందు మూసీ కాలువపై రూ. 40లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జిలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జెడ్పీటీసీ జీడి భిక్షం, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చింత వెంకన్న, ఉపాధ్యక్షులు చెరుకుపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

సూర్యాపేట : దివంగత మీలా సత్యనారాయణ, అనంతుల జనార్దన్ జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ సోమవారం రోగులకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పయిడిమర్రి కేశవులు పాల్గొన్నారు.